

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శనివారం 25 అక్టోబర్ 2025 పేజీలు 8


రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా

## మద్దతు ధర పొందాలి

### నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మునుగోడు,మేజర్ న్యూస్:**
కష్టపడి పండించిన పత్తికి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర పొందాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని సలాసర్ కాటన్ మిల్లులో సెంట్రల్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు కష్టపడి పండించిన పత్తిని అర బెట్టుకొని తేమ శాతం 8 నుండి 12శాతం ఉండే విధంగా చూసుకొని మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు.రైతులు తొందరపడి హుటాహుటిన తీసుకువచ్చి ఇబ్బంది పడవదన్నారు.ప్రతి రైతు కపాస్ కిసాన్ యాప్ ను తమ మొబైల్ లో డౌన్లోడ్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకోనీ ఆసమయానికి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు.అనంతరం కొనుగోలు కేంద్రం లోని తూకంయంత్రాలు, తేమకొలిచే పరికరాలు,( మిగతా వార్త 2లో)




- నాలుగు నెలలుగా అందని కమిషన్
- జిల్లాలో 997 రేషన్ దుకాణాలు
- సుమారు 6 కోట్లకు పైనే బకాయిలు
- భారంగా మారిన నిర్వహణ
- దుకాణ కిరాయిలు కట్టలేక ఇబ్బందులు

## ఇబ్బందుల్లో రేషన్ డీలర్లు

**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:**
రేషన్ డీలర్లకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన కమిషన్ బకాయిలు చెల్లించకపోవడంవల్ల వారు అనేకఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడింది. గత నాలుగు నెలలుగా కమిషన్ డబ్బులు రాకపోవడంతో దుకాణాల కిరాయిలు సైతం చెల్లించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని రేషన్ డీలర్లు వాపోతున్నారు. తమకు రావలసిన కమిషన్ డబ్బులు చెల్లించాలని రేషన్ డీలర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టి అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేకుండా పోయింది. ( పూర్తివార్త 2లో)

## మెగా జాబ్ మేళాకు 30వేలకు పైగా దరఖాస్తులు

- జాబ్ మేళా రెండు రోజులపాటు నిర్వహణ
- ఉమ్మడి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ, మేజర్ న్యూస్:** హుజూర్నగర్లో శనివారం జరగనున్న మెగా జాబ్ మేళాకు 30,000 వేల మందికి పైగా నిరుద్యోగులు జాబ్ మేళాలో పేర్లు నమోదు అయ్యాయని అవి మరి ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి నిరుద్యోగి జాబ్ మేళాలో పాల్గొనే విధంగా రెండో రోజు నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం సూర్యాపేట జిల్లా అధికార యంత్రాంగంతో పాటు కోదాడ,హుజుర్నగర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు.జాబ్ మేళాలో పాల్గొం టున్న 255 పై చిలుకు పరిశ్రమల వివరాలను కేటగిరీ వారిగా విభజించి పూర్తి వివరాలను ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పెరుగుతున్న నిరుద్యోగులసంఖ్యకు అనుగుణంగాఅల్పాహారం,భోజన వసతి సౌకర్యాల కల్పన ఏర్పాట్లు ఇబ్బంది లేకుండా చేస్తున్నట్లు తెలిపారు.జాబ్ మేళాకు హుజుర్నగర్ కు తరలి వస్తున్న నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రతి ఆర్ టి సి బస్ మేఘా జాబ్ మేళా సమీపంలో వచ్చేలా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.జాబ్ మేళా కు హాజరవుతున్న నిరుద్యోగులకు ఎక్కడ అసౌకర్యం కలుగ కుండా ఉండేలా వాలంటరీల ను ఏర్పాటు చేశా మ న్నారు .ట్రాఫిక్ నియంత్రణకు జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తుందన్నారు.రెండో రోజు కొనసాగింపు విషయమై నల్లగొండ, భోనగిరి యాదాద్రి జిల్లాల ప్రభుత్వ యంత్రాంగంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు. రెండో రోజు కోనసాగింపు విషయమై నిరుద్యోగులకు సమా చారం అందించేలా మూడు జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశా లు ఇచ్చారు.తక్షణమే గ్రామ కార్యదర్శులను,గ్రామ పోలీస్ అధికారులతో సమాచారం చేర వేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లకు,ఎస్.పి లకు సూచనలు చేశారు. నిరుద్యోగులు ఎవరు ఆందోళన పడకుండా దరఖాస్తుదారులందరూ వారు చేసుకున్న నమోదు సీరియల్ ప్రకారం హాజరు కావాలన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే

## కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:**
రౌడీ షీటర్స్ ల కదలికల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లాలో రౌడీ షిటర్స్ ఎవరైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని జిల్లా ఎస్పి హెచ్చరించారు. జిల్లా పరిదిలో వివిధ కేసులలో ఉన్న దాదాపు 40 మంది ముఖ్యమైన రౌడీ షిటర్లకు పిలిపించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. జిల్లా పరిధిలో రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలో ఉన్నాయని,చట్ట వ్యతిరేక కార్యలాపాలు ఆర్థిక,భూసెటిల్మెంట్లు లాంటివిచేస్తూ సామాన్య ప్రజల



పై దౌర్జన్యాలు, బెదిరింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ( మిగతా వార్త 2లో)

# ఇబ్బందుల్లో " రేషన్ " డీలర్లు

**మేజర్ న్యూస్, నల్గొండ జిల్లా బ్యూరో:**
రేషన్ డీలర్లకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన కమిషన్ బకాయిలు చెల్లించక పోవడం వల్ల వారు అనేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడింది. గత నాలుగు నెలలుగా కమిషన్ డబ్బులు రాకపోవడంతో దుకాణాల కిరాయిలు సైతంచెల్లించలేని పరిస్థితులు ఏర్పడ్డాయని రేషన్‌డీలర్లు వాపోతున్నారు. తమ కు రావలసిన కమిషన్ డబ్బులు చెల్లించాలని రేషన్ డీలర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టి అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేకుండా పోయింది. కమిషన్ డబ్బులు రేషన్ డీలర్లకు ప్రభుత్వం పెంచుతామని చెప్పిన ఇప్పటివరకు అమలు కావడం లేదు. పాత బకాయిలు సైతం ఇవ్వకపోవడంతో నల్గొండ జిల్లాలో సుమారు 6 కోట్ల వరకు బకాయిలు పేరుకుపోయినట్లు సమాచారం. జిల్లాలో 997 రేషన్ దుకాణాలు ఉన్నాయి. అందులో 5 లక్షల24 వేల రేషన్ కార్డులు కలిగిన వారు ఉన్నారు. అయితేఐదులక్షల 28309 కుటుంబాలకు రేషన్‌బియ్యం అందుతున్నట్లు సమాచారం. ఎమ్ ఎల్ ఎస్ పాయింట్లు ద్వారా ఈ షాపులకు సరుకులు సరఫరా అవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం క్వింటాకు రూ.90 కాగా, రాష్ట్ర ప్రభుత్వం కింటాకు రూ.50 లు కలిపి మొత్తం రూపాయలు 140 రూపాయలు కమిషన్ రూపంలో చెల్లిస్తారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి రేషన్ డీలర్లకు కేవలం రెండు కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు సమాచారం. ఇంకా రేషన్ డీలర్లకు సుమారు 6 కోట్ల వరకు కమిషన్ రావాల్సి ఉన్నట్లు డీలర్లు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరిస్తామని డీలర్లకు కమిషన్ 3000 రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటివరకు పార్టీ అధికారంలోకి వచ్చాక రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా మర్చిపోయింది. తమిళనాడు, కేరళ రాష్ట్రాల తరహాలో మన రాష్ట్రంలో కూడా డీలర్లకు కమిషన్ తో పాటు గౌరవ వేతనం చెల్లించాలని రేషన్ డీలర్లు డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని గతంలో రేషన్ డీలర్లు నిరసన కార్యక్ర మాలు చేపట్టి మండల తహసీల్దారులకు, జిల్లా కలెక్టర్‌కు సైతం వినతి పత్రాలు అందజేశారు. ఇటీవల పౌరాసరపరాల శాఖ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన స్టీఫెన్‌రవీంద్ర రేషన్‌డీలర్ల సమస్యలపట్ల సానుకూలంగా స్పందించి పరిష్కరిసామని చెప్పినట్లు తెలుస్తుంది. ఇప్పటివరకు రేషన్ డీలర్లకు చెల్లించాల్సిన కమిషన్ బకాయిలు చెల్లించలేకపోయారు. ప్రతినెల సమయపాలన పాటిస్తూ లబ్ధిదారులకు రేషన్ డీలర్లు ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నారు. పలువురు రేషన్ డీలర్లు షాపులను అద్దె భవనాల్లో కొనసాగిస్తున్నారు. వాటి కిరాయిలు సైతం చెల్లించలేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల కు ముందు ఇచ్చి రామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని రేషన్ డీలర్లు డిమాండ్ చేస్తున్నారు. కమిషన్ డబ్బులను చెల్లించి డీలర్లకు న్యాయం చేయాలని, ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించి రేషన్ డీలర్లు నాదుకోవాలని ఆ సంఘ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలు

**మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్:**
రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలతో నేలపాలైంది. గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నల్లగొండ జిల్లా లో నిపలు మండలలోని పంట పొలాలు ఈదురుగాలికి పూర్తిగా దెబ్బతిన్నాయి. చేతికి అందిన పంట వర్షాలతో నేలకు ఒరిగిపోవడంతో ఏ రైతును మందలించిన కన్నీళ్లే మిగిలాయి. వానకాలం పంటలపై రైతుల్లో గుబులు నెలకొంది. సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రకృతి సహకరించక రైతు లు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో రైతుల్లో మరింత గుబులు నెలకొంది. సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ప్రకృతి సహకరించక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నడంతో రైతులు మరింత గుబులు నెలకొంది. ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకొని పుట్టెడు పెట్టుబడులు పెట్టి కళ్ళల్లో ఒత్తులు వేసుకుని పంటలు కాపాడుకుంటూ వస్తున్న రైతులకు వర్షాలు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఇప్పటికే ముందస్తుగా నాటుబెట్టిన పంట పొలాలను రైతులు కోత మిషన్ లో సహాయంతో పంటను కోసి మిల్లులకు తరలిస్తున్నారు. మరికొన్ని పంట పొలాలు పొట్ట దశలో ఉండగా ప్రస్తుతం కురుస్తున్న వాళ్ళ వర్షాలకు చేతికందే దశలో ఉన్న పంట పొలాలు నేలకు ఒరుగుతుండడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు. మండలంలోని



రాగడప, రాయిని పాలెం,శెట్టిపాలెం రావులపెంట, మొలక పట్నం, లక్ష్మీదేవి గూడెం ఆమనగల్లు తదితర గ్రామాల్లోని పంట నష్టం తీవ్రంగా వాటిల్లింది ఎలాంటి జీవనాధారం లేని వారు వ్యవసాయంపై మక్కువతో కాలు రైతులుగా మారుతున్నారు. గ్రామాల్లోనే వ్యవసాయ భూములును కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. గతంలో కంటే ఈసారి కౌలు రైతులకు కన్నీళ్లు, అప్పులు తప్ప ఏమి మిగిలే పరిస్థితి కనిపించడం లేదు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో కౌలు రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. ప్రస్తుతం పంట పొలాలను చూస్తుంటే కౌలు రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేటట్లు లేదు.

## హమాలీ కార్మికులకు కనీస వసతులు లేవు

**చింతపల్లి, మేజర్ న్యూస్ :**



మాల్ వ్యవసాయ మార్కెట్ హమాలి కార్మికులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు సీనియర్ నాయకులు ఉడుగుండ్ల .రాములు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి. బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ .చందు నాయక్ మాట్లాడుతూలి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాలు కాలంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు ముందుకు తీసుకు వస్తున్నారని అన్నారు. దశాబ్ద కాలం కార్మికుల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొస్తున్నారని విమర్శించారు.మాల్ వ్యవసాయ మార్కెట్ లో హమాలీ కార్మికులకు కనీసం బాత్రూం లు, లెట్రిన్ రూమ్ లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ మార్కెట్ హమాలి కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షలు ప్రభుత్వం వర్తించే విధంగా చేయాలని, హమాలి కార్మికులందరికీ గుర్తింపు కార్డులు,ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.అనంతరం మాల్ వ్యవసాయ మార్కెట్ హమాలి నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా కాయితీ. యాదగిరి రెడ్డి, అధ్యక్షులుగా బట్టు. సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా రెడ్డమోని. నరసింహ,ఉపాధ్యక్షులుగా రెడ్డమౌని. మహేష్, సుజాత,సహాయ కారదర్శులుగా కాగు .నరసింహ, అబ్బయ్య,కోశాధికారిగా గునుగంటి .చిన్న జంగయ్య,సలహాదారులుగా ఉడుగుడ్ల. రాములు.మొత్తం 41 మంది తోటి వ్యవసాయ హమాలి కార్మికుల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

## కోదాడ 18వ వార్డులో ప్రమాదకరంగా కల్వర్టు

**కోదాడ ,మేజర్ న్యూస్:**



కోదాడ పట్టణంలోని 18 వ వార్డు పరిధిలోని ఖమ్మం క్రాస్ రోడ్డు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్క వీధి మొదట్లో డ్రైనేజీపై నిర్మించిన కల్వర్టు సగభాగం కూలిపోయి తేలిన ఇనుప చూవ్వలతో ప్రమాదకరందగా మారింది. కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు స్థానికంగా నివసించే ప్రజలు ఏ క్షణాన ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళలో ఇప్పటికీ అనేకమంది డ్రైనేజీ కాలువలో పడి గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందారని ఎటువంటి ప్రమాదం జరగకముందే మున్సిపల్ అధికారులు కల్వర్టును నిర్మించి సమస్యను పరిష్కరించాలని ఆ వీధిలో నివసించే స్థానికులు కోరుతున్నారు.

## రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర పొందాలి

(మొదటి పేజీ తరువాయి)

నిల్వ గదులు, రవాణా సదుపాయాలను సవివరంగా పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగి, రైతుల ఖాతాలకు చెల్లింపులు వేగంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధితఅధికారులను ఆమెఆదేశించారు.అదేవిధంగా కేంద్రం లో ఉన్న సిబ్బందికు తగు సలహాలు సూచనలు ఇచ్చి రైతులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు.ఈ సీసీఐ కేంద్రం ప్రారంభంతో మునుగోడు పరిసర ప్రాంతాల రైతులకు పెద్ద మేలు చేకూరనుంది హర్షం వ్యక్తం చేశారు. పత్తి రైతులకు తగిన మద్దతు ధరతో పాటు పారదర్శక కొనుగోలు వ్యవస్థ అందుబాటులోకి రావడం రైతాంగానికి ఊరట కలిగించే అంశం అన్నారు. పత్తి తేమ శాతం 8 నుండి 12 శాతం మధ్య ఉన్నప్పుడే కనీస మద్దతు ధర వర్తిస్తుం దని వివరించారు. అలాగే రైతులు తమ పత్తిని శుభ్రంగా, తగిన తేమ శాతంతో తీసుకురావాలని సూచించారు.రైతులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు తమపత్తిని అమ్ముకొనిమోసపోవద్దని తెలిపారు.ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా విక్రయించవచ్చని చెప్పారు.అనంతరం కచాలపురం ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా అకాల వర్షాల వలన సిబ్బందికి తగుసలహాలు,సూచనలు ఇచ్చారు.అర బెట్టిన ధాన్యాన్ని ఎప్పటికపుడు మిల్లర్లకు తరలించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్ , ఏ డీ మార్కెటింగ్ ఛాయాదేవి,చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారా యణ వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి,చండూరు ఆర్డీవో వందనపు శ్రీదేవి,సీసీఐ కొనుగోలు ఇంచార్జి బాలచంద్ర నిమ్జ,చండూరు వ్యవసాయ శాఖ అధికారి కత్తుల రవి,పర్యవేక్షకులు రాజేందర్ ,మునుగోడు తహసిల్దార్ నేలపట్ల నరేష్, మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి, వ్యవసాయ సహాయక సంచాలకులు బి.వేణుగోపాల్ ,మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ, రెవె న్యూ ఇన్స్పెక్టర్ చింతనూవంశీ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు మాదగోని నరసింహ గౌడ్, పాలకూరి యాదగిరి గౌడ్,షేక్ వాయిద్,నికిల్ ,మౌనిక కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు వేమిరెడ్డి జితేం దర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, ఊపరబోయిన నరసింహ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,తాజా మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న,జాల వెంకటే శ్వర్లు, పగిళ్ల బిక్షం,నడింపల్లి యాదగిరి, జక్కలి శ్రీనివాస్, మండల నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసిలు పందుల భాస్కర్,జిట్టగోని యాదగిరి,ఆరేళ్ల సైదులు, మధగోని దేవలోకం, వంగూరి అశోక్,మేడి యాదగిరి, కొనుగోలు కేంద్రం యాజమాన్యం అదితి అగర్వాల్ ,బిందు శ్రీను, ప్రజా ప్రతినిధులు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి)

తప్పు చేస్తే ఎంతటి వారైన చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని ఇప్పటికే పలువురికి శిక్షలు విధించడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లాలో ప్రతి ఒక్కరి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని అన్నారు. ఎవరైన అసాంఘిక నేరాలకు పాల్పడితే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ నమోదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.సత్ప్రవర్తనతో మెలిగే వారికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, తమ పాత పద్ధతులను వదులుకొని సత్ప్రవర్తనతో మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహదపడుతూ ఉండాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజా రక్షణకు జిల్లా పోలీసు ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ కొలను శివరాం రెడ్డి 2 టౌన్ సిఐ రాఘవ రావు,1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఐ హరిబాబు,2 టౌన్ ఎస్.ఐ సైదులు, రూరల్ ఎస్.ఐ సైదా బాబు తదితరున్నారు. అదేవిధంగా పోలీసుల అమరవీరుల దినోత్సవ సందర్భంగా 150 మంది పోలీసులు రక్తదానం చేశారు.

## పల్లె దవఖాన ఏర్పాటు చేయాలి

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్**



నేరేడుచర్లమండలం జానాలదిన్నలో పల్లె దావఖనను ఏర్పాటు చేయాలని సామాజికకార్యకర్త తక్కెళ్ళ నాగార్జున జిల్లా వైద్య అధికారి డిఎంహెచ్వో చంద్రశేఖర్ ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిత్యం పల్లెలో వృద్ధులు వికలాంగులు దూర ప్రాంతాలకు వెళ్లలేని స్థితిలో ఉన్నారని వారికి సరైన వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారి కోసం పల్లె దవఖానాలు ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్యం అందించాలని కోరారు

## నేడు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల,మేజర్ న్యూస్:**



రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్నగర్పట్టణంనందు నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగంచేసుకోవాలనికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బచ్చుఅశోక్కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సహకారంతో హైదరాబాద్ వెళ్లకుండానే 150 ప్రైవేట్ సంస్థల నుండి సుమారు 2 వేల నుండి 5వేల ఉద్యోగ అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో యువతి, యువకులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని అన్నారు.ఉత్తమ్ దంపతుల ముందు చూపుతో రెండు నియోజకవర్గాల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు జాబ్మేళా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. నేడు నిరుద్యోగులు కావాల్సిన పత్రాలతో హుజూర్నగర్ పట్టణం సకాలంలో చేరుకొని మెగా జాబ్ మేళా లో పాల్గొనాలని కోరారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**



తెలంగాణరాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 25, 26 తేదీన హుజూర్ నగర్ పట్టణం పెర్ల్ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న భారీ ఉద్యోగమేళాకు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ మేళా తెలంగాణ డిజిటల్ ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ఛేంజ్ సహకారంతో సింగరేణి కోల్ కాలరీస్ లిమిటెడ్ , తెలంగాణ ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సుమారు 250 వివిధ రంగాల ప్రయివేటు రంగ కంపెనీలు10వతరగతి పైగా చదివిన అభ్యర్థులకు వివిధ రంగాల్లో ప్రైవేట్ సెక్టార్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు అందించనున్నాయి అని,ఈ మేళాలో రాష్ట్రంలోని ప్రముఖ ఐటీ కంపెనీలు, ఫార్మా సంస్థలు, ఇంజనీరింగ్ అండ్ కన్స్ట్రక్షన్,మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు,ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగ సంస్థలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని అభ్యర్థులు శనివారం ఉదయం హుజూర్నగర్ కు చేరుకుని ఇంటర్వ్యూలలో పాల్గొనాలని అభ్యర్థులు ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకుని, ఐదు రెజ్యూమ్లు తీసుకెళ్లాలని సూచించారు.ఒక్కో అభ్యర్థికి ఐదు వరకు కంపెనీలలో ఇంటర్వ్యూలు అటెండ్ అయ్యే అవకాశం ఇవ్వబడుతుందని ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని నిరుద్యోగులు ఆన్లైన్, స్కానర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని ఐదు సెట్ల రెజ్యూమ్, విద్యార్హత జీరాక్స్ పత్రాలతో జాబ్ మేళాలో డైరెక్ట్ గా పాల్గొనవచ్చు అని తెలిపారు.

## మణికంఠ స్టీల్ ట్రేడర్స్ షాప్ ప్రారంభం

**దేవరకొండ, మేజర్ న్యూస్:**



దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు వద్ద మాజీ జడ్పీటీసీ మారుపాకల అరుణ సురేష్ గౌడ్ ఏర్పాటు చేసిన "మణికంఠ స్టీల్ ట్రేడర్స్ షాప్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, స్టీల్ ట్రేడర్స్ షాప్ ను ప్రారంభించి షాప్ యజమానికి అరుణ సురేష్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ని షాప్ యాజమాని సురేష్ గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కో కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, హన్మంతు వెంకటేష్ గౌడ్,ఆంధ్ర రాజేష్ పాల్గొన్నారు.

# డిప్యూటేషన్లకు కేంద్ర బిందువు గా మారిన నల్లగొండ జిల్లా

## కలెక్టర్లను సైతం పక్కదారి పట్టిస్తున్న.గిరిజన సంక్షేమ శాఖ అధికారులు.

**మిర్యాలగూడ టౌన్, అక్టోబర్ 24 మేజర్ న్యూస్**




బదిలీ నిబంధనలకు విరుద్ధంగా ఒక వ్యక్తికి లాభం చేకూర్చే విధంగా నల్గొండ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ,అధికారులు ప్రభుత్వ నిబంధనలను పక్కకు పెట్టి, తెలంగాణ ప్రభుత్వం బదిలీలపై నిషేధం విధించినప్పటికీ షిఫ్టింగ్ పేరిట వేరే ఇతర జిల్లాకి బదిలీ చేసినట్లుగా చూపిస్తూ మరల నల్గొండ జిల్లా కార్యాలయానికి తీసుకురావడం వెనుక మతలబు ఏమిటని భారత విద్యార్థి ఫెడరేషన్ మిర్యాలగూడ డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్ అన్నారు.ప్రభుత్వ నిబంధనలకువిరుద్ధంగా షిఫ్టింగ్ పద్ధతిలో డిప్యూటేషన్ పై అవినీతి ఆరోపణలు ఉన్నా కానీ నల్గొండ జిల్లా కు తీసుకువచ్చి, ఉద్యోగుల సర్వీస్వ్యవహారాలలో కీలకమైన ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ ని తిరిగి అతనికే అప్పజెప్పడం వెనుక జరిగిన లావాదేవీల వ్యవహారం ఏంటి? సీనియర్ అసిస్టెంట్ నల్గొండ జిల్లాలో అతని డిప్యూటేషన్ తక్షణమే రద్దు చేయాలి. రెగ్యులర్ పోస్టు సూర్యాపేటకు పంపించి అక్కడ కనీసం రెండు మూడు రోజులు కూడా విధులు నిర్వహించకుండా నల్లగొండ, సూర్యపేట జిల్లా కలెక్టర్లను సైతం మోసం చేస్తూ తిరిగి నల్గొండ గిరిజన సంక్షేమ కార్యాలయంలో అక్రమ డిప్యూటేషన్ ద్వారారావడం జరిగింది. తక్షణమే ఆడిప్యూటేషన్ రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.నల్గొండ జిల్లా గిరిజన శాఖలో రెగ్యులర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టుఖాళీగా లేనప్పటికీ, మాడవిభాగం సీనియర్ అసిస్టెంట్పోస్టు శాంక్షన్ అయి ఉన్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ పద్ధతిలో 2018 లో యాదాద్రి భువనగిరి నుంచి నల్గొండ జిల్లా కి సీనియర్ అసిస్టెంట్ గా అప్పటి అధికారుల అండదండలతో వచ్చి, రెగ్యులర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టు లేనప్పటికీ, మాడా సీనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వం నుంచి రెగ్యులర్ ఎంప్లాయ్ 010 పద్దు కింద జీతం లేనప్పటికీ, ఉన్నతాధికారుల అండదండలతో యదేచ్ఛగా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ రెగ్యులర్ ఎంప్లాయ్ సాంక్షన్ పోస్ట్ లేని స్థానంలో 8 సంవత్సరాల నుంచి జీతం తీసుకోవడం అనేది ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధం. సీనియర్ అసిస్టెంట్ కి సాంక్షన్ పోస్ట్ లేనప్పటికీ, మాడ విభాగంలో 010 పద్దు క్రింద జీతం ఇవ్వడంలో ప్రభుత్వం నుంచి ఏమైనా అనుమతి తీసుకున్నారా? నిబంధ నల ప్రకారం గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్దు కింద జీతం ఇవ్వాలి..మరి ఇట్టి జీవితం సదరు సీనియర్ అసిస్టెంట్ కు ఇవ్వడానికి ప్రభుత్వం నుంచి ఏమైనా బడ్జెట్ ప్రతిపాదనలు 2018 లో గిరిజన శాఖ నల్గొండ నుంచి పంపినారా? సీనియర్ అసిస్టెంట్ పై వచ్చిన అవినీతి ఆరోపణల పైన ఏ విధమైన చర్యలుతీసుకున్నారు? సీనియర్ అసిస్టెంట్ అతిక్ పై వచ్చిన ఆరోపణలు వాస్తవమని నిజ నిరూపణ అయినవి.మరి తక్షణ చర్యగా తెలంగాణ ప్రభుత్వంనుంచి ట్రాన్స్ఫర్స్ బ్యాన్ ఉన్నప్పటికీ, షిఫ్టింగ్ పేరుతో వేరే జిల్లాకి బదిలీ చేసి, మరలతక్షణమే ఇలాంటి అవినీతి ఆరోపణలు ఉన్న ఉద్యోగిని డిప్యూ టేషన్ పై నల్గొండ జిల్లాకు వెంటనే తీసుకురావడం వెనక ఏ రకమైన ఆర్థిక లావాదేలు జరిగినాయి? జిల్లాకు ప్రభుత్వం నుంచి ట్రాన్స్ఫర్లు నిషేధం ఉన్నప్పటికీ హుటాహుటిన ప్లేసు షిఫ్టింగ్ పేరిట వేరే జిల్లాకు బదిలీ చేసి మళ్లీ హడావిడిగా అదే నోట్ ఫైల్ పైన నల్గొండ జిల్లాకు డిప్యూటేషన్ గా తీసుకురావడం వెనుక ఆంతర్యం ఏమున్నది.డిపార్ట్మెంట్లో కీలకమైన విభాగమైన ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ ను నిర్వర్తిస్తూ గిరిజన శాఖ ఉద్యోగులను ప్రమోషన్లు, పనిష్మెంట్లు, విచారణలు, ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవ్స్, స్కాలర్షిప్స్, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం, బిఎస్ స్కాలర్షిప్ తదితర అన్ని అంశాలకు సంబంధించిన సెక్షన్ నుతన గుప్పిట్లో పెట్టుకొని, అక్రమ పద్ధతిలో జీవో 140కి విరుద్ధంగా, సీనియర్ అసిస్టెంట్ సాంక్షన్ పోస్టు, నల్గొండలో లేనప్పటికీ, అందులో నియామకమై 010 పద్దు కింద రెగ్యులర్ వేతనము ను, 2018 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు దాదాపు ఏడు సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన గిరిజన సంక్షేమ శాఖ నల్లగొండ జిల్లా సీనియర్ అసిస్టెంట్ పై వచ్చిన అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే అతని ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ ను నల్గొండ జిల్లాలో తొలగించి, ఇప్పటివరకు 010 వేతనం కింద పొందిన రెగ్యులర్ శాలరీని రికవరీ చేసి, అతని పూర్వ స్థానముకు పంపగలరని లేని పక్షంలో ఎస్ ఎఫ్ ఐ నల్లగోండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వేములపల్లి మండల కార్యదర్శి పుట్ట సంపత్ ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేశ్వర్లు బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన పోరాటాలకు సిపిఐ మద్దతు

**- రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలు వెంటనే చెల్లించాలి**

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్**

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**




ప్రతి న్యాయమైన పోరాటాలకు సిపిఐ మద్దతు ఎప్పుడూ ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నాచంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 12వేలమంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్అయ్యి తమకు దక్కవలసిన బెనిఫిట్స్ ఏవి అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో స్పందించాలని సూచించారు. ఈనెల 30న హుజూర్ నగర్ లో సిపిఐ సూర్యాపేట జిల్లా జనరల్ బాడీ సమావేశం జరుగుతుందన్నారు.ఈసమావేశంలో రాష్ట్ర, జాతీయ మహాసభ నిర్ణయాల ను తెలియజేస్తారు.సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెలికంటి సత్యంతో పాటు పలువురు సిపిఐ ప్రముఖ నాయకులు పాల్గొంటారు అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్,దేవరం మల్లేశ్వరి సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు జడ వెంకన్న,సోమ గాని కృష్ణ, మామిడి వెంకయ్య,ఇందిరాల వెంకటేశ్వర్లు, చెన్న గాని సైదులు,చక్రాల స్టాలిన్, సుందరి పద్మ, మామిడి నరసయ్య, జక్కుల రమేష్ పాల్గొన్నారు.

## ఎకరానికి పంట నష్టం రూ.30 వేలు ఇవ్వాలి: జూలకంటి రంగారెడ్డి

**మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్:**



అకాల వర్షాలతో నష్ట పోయిన రైతులకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం లోని ఐలాపురం గ్రామ శివారు లో ఆకాల వర్షాలతో పడిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. నేరుగా పంట పొలాల్లోకి వెళ్లి నేలకొరిగిన పొలాలను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎన్నో కష్టాలు పడి పంటలు సాగు చేసుకుంటున్నా ప్రకృతి వైపరీత్యాల కారణంగా అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటలు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి 40 వేల కు పైగా పెట్టుబడి పెట్టారని తీరా ఇప్పుడు ఆకాల వర్షాలతో పంట మొత్తం దెబ్బతిన్నదన్నారు. గత 3 రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షల ఎకరాల పత్తి, వరి, ఇతర పంటలు దెబ్బతిన్నాయన్నారు. నష్ట పోయిన పంటలకు ఎకరానికి 30 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు మూడవత్ రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, కోట శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయన్న, హనుమ నాయక్, చిన్న సాయన్న, నాగేశ్వర రావు నాయక్, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పార్కిన్సన్స్ మెదడుకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధి

## మనిషి కదలికలను ప్రభావితం చేస్తుంది
## హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ న్యూరో సర్జన్ డా. రాజేష్ అలుగోలు

**నల్గొండ ప్రతినిధి,మేజర్ న్యూస్**




పార్కినన్స్ వ్యాధి మెదడుకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధి, ఇది మనిషి కదలికలను ప్రభావితం చేస్తుందని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ న్యూరో సర్జన్, క్లినికల్ డైరెక్టర్ డా.రాజేష్ అలుగోలు అన్నారు.శుక్రవారం నలగొండ పట్టణకేంద్రంలోని హైదరాబాద్‌రోడ్‌లోని మనోరమహెూటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ వ్యాధిని వణుకుడు వ్యాధి అంటారు.ఈ వ్యాధితో మెదడులోని డోపమైన్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేసే నరాల కణాలు దెబ్బతింటాయని ఆయన చెప్పారు.దీని కారణంగా మనిషిలో వణుకు,కండరాల బిగుతూ,కదలికలో నెమ్మదిగా అవడం వంటి ప్రధాన లక్షణాలు కనిపిస్తాయని ఆయన పేర్కొన్నారు.దీనికి శాశ్వత నివారణలేదని, చికిత్సల,మందుల ద్వారా లక్షణాలను నియంత్రించవచ్చని ఆయన పేర్కొన్నారు. వణుకు సాధారణంగా ఒక చేతిలో మొదలై,తరువాత కాళ్లు,దవడకు వ్యాపిస్తుందనన్నారు.కండరాల బిగుతు తో శరీరంలోని కీళ్లలో కదలిక తగ్గిపోతుందని తెలిపారు. దీంతోపాటు కదలిక మందగించడంతో పనులను నెమ్మదిగా చేయడం,నడకలో ఇబ్బందులుఏర్పడతాయని పేర్కొన్నారు.ఈవ్యాధి తీవ్రత పెరిగిన కొద్దీ సమతుల్యత సమస్యలు ఏర్పడి,కింద పడిపోయే ప్రమాదం ఏర్పడుతుందని డా.రాజేష్ అలుగోలు పేర్కొన్నారు.ముఖ కవళికలు లేకుండా పోతాయి. వ్యాధి ముదిరిన కొద్దీమాటలో తడబడటం,వాసన శక్తి కోల్పోవడం, నిద్రలేని సమస్యలతో పాటు,తీవ్రమైన నొప్పి,విపరీతమైన ఆలోచనలు ఉత్పన్నమవుతాయని తెలియజేశారు.ఈ వ్యాధికి పూర్తిస్థాయిలోనివారణలేదని, లక్షణాలను గుర్తించడానికి హైటెక్ సిటీ యశోద హాస్పిటల్‌లో చికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఈ వ్యాధిని తగ్గించడానికి వైద్యులు "లేవో డోప"మందును సిఫార్సు చేస్తారని చెప్పారు.మెదడు ఆరోగ్యానికి శారీరక శ్రమ చాలా ముఖ్యమని,బైకింగ్,ఈత కొట్టడం,ఏరోబిక్ వ్యాయామాలు చేయడంతో పార్కి నన్స్ వ్యాధి నుండి కొద్దిగా ఉపశమనం కలుగుతుందన్నారు. ఆరోగ్యకమైన ఆహారాన్ని భుజించాలన్నారు. ఈ వ్యాధి సోకకుండా వ్యవసాయ రసాయనాల పురుగులమందులు,డిటర్జెంట్లు, ద్రావణాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ వ్యాధికి హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ లో అత్యాధునిక న్యూరో సర్జన్ డాక్టర్స్ అందుబాటులో ఉన్నరన్నారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్స్ టీం లీడర్ గంగుల చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సదరం కేంద్రం తనిఖీ

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః**

ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆధునీకరించిన వికలాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని (సదరం) సుందరంగా తీర్చిదిద్దడం పట్ల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంతృప్తి వ్యక్తం చేశారు.శుక్రవారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని వికలాంగుల దృవపత్రం జారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కాగా 15 లక్షల రూపాయల వ్యయంతో ఇదివరకు ఉన్న వికలాంగుల ధ్రువపత్రం జారీ కేంద్రాన్ని ఆధునికరించడం జరిగింది. వాల్ పెయింటింగ్స్, డాక్టర్లు, రోగులు విడివిడిగా వేచి ఉండేందుకు విభాగాలు, టాయిలెట్లు, కుర్చీలు, ఫ్యాన్లు తదితర సౌకర్యారాన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆధునీకరించిన సదరం శిబిరంలో పనులు చివరిదశకు చేరుకోగా, పనులన్నీ పరిశీలించిన తర్వాత జిల్లా కలెక్టర్ వికలాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని అందంగా తీర్చిదిద్దడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు .డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణకుమారి, డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, ఆర్ఎం ఓ డాక్టర్ మహేష్ కుమార్, డాక్టర్లు రత్న, స్వప్న, రజని, వినయ్ ఉన్నారు.



## ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధరను పొందాలి

**మర్రిగూడ, మేజర్ న్యూస్:**



దళారి వ్యవస్థతో నష్టపోతున్న రైతులనుదృష్టిలో ఉంచుకొని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. శుక్రవారం యరగండ్లపల్లి లక్ష్మీనరసింహ కాటన్ ఆగ్రో మిల్లు పత్తి కొనుగోలు కేంద్రాన్ని మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు అధికారులతో కలిసిప్రజాప్రతినిధులు ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలుకేంద్రాలలో పత్తిని అమ్మి కనీసం మద్దతుధర 8110 రూపాయలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ సీఈఓ వేణు, మండల వ్యవసాయ అధికారి సాహష్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, మాజీ సర్పంచ్ మాడం శాతమ్మ వెంకటయ్య, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మార్నేని లర్దయ్య, ప్యాక్స్ బాయికాడ ఏడుకొండల గౌడ్, పగడాల లింగయ్య, మాజీ ఎంపిటిసి ఏర్పుల శ్రీశైలం, యూత్ నాయకులు మాతంగి నవీన్, పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ

**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్ః**



నాగార్జునసాగర్ లోని నందికొండ మున్సిపాలిటీ అయ్యప్ప స్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని శుక్రవారం నాడు ఆంజనేయ స్వాములకు ,అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ,హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి అయ్యప్ప స్వామికు పూజలు నిర్వహించి ,ఆశీర్వాదం తీసుకొని చిన్ని గురు స్వామి ఆధ్వర్యంలో స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి , రాజగోపాల్ రెడ్డి ,మాయకోటి శంకర్, అంజి రెడ్డి ,జనార్ధన్ , యోహన్ అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాములు పాల్గొన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ

**మునగాల, మేజర్ న్యూస్:**



మునగాల మండల పరిధిలోని నరసింహ పురం గ్రామంలో స్వయంభు శ్రీ కోదండ రామ స్వామి కళ్యాణ మహెూత్సవం కార్తీక పౌర్ణమి సందర్భముగా శుక్రవారం కర పత్రిక ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు రామయ్య ,ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యు పుల్లూరివెంకటనారాయణ , గుండు లక్ష్మి నారాయణ ,బొమ్మ పెద్ద వెంకన్న, కుక్కదపు శ్రీను, కొమ్ము వెంకన్న రంగుల శ్రీను, అల్లి చిన రామయ్య, వీరబోయిన వెంకన్న, రంగా, చిన్న, చెరుపల్లి సత్యం , భారీ రామయ్య, షేక్ అజ్జి ,సోడా రామయ్య,భారీ లక్షమయ్య పిచ్చయ్య,బాలిన అంజయ్య, లింగయ్య, భారీ బొబ్బ య్య. గి దేవాలయ కమిటీచైర్మన్ గుండు మధుసూదన్ రావు, ధర్మకర్తలు కుక్కడపు రామకోటయ్య,బాణాల శ్రీను చారి ,బొమ్మ నాగేశ్వరరావు, సంద్ర రోజా లింగయ్య ఇతర భక్తులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**నూతనకల్, మేజర్ న్యూస్ః**



సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం చిల్పకుంట్ల గ్రామంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం సభకు హాజరై మాట్లాడుతూ రైతులు పండించిన పత్తిని ఎక్కడైనా అమ్ముకునే విధంగా అవకాశం కల్పించాలన్నారు.క్వింటాపత్తికి రూ.10,075/- ధర నిర్ణయించి రూ. 475/-బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం రైతు సంఘం గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సామ సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉప్పుల పరమేష్ తో పాటు 11 మంది సభ్యుల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కూసు సైదులు,బొజ్జ శీను,గజ్జల శ్రీనివాస్ రెడ్డి,సాయి రెడ్డి, అనంతుల రాఘవులు,బత్తుల తిరుమలేష్,తోట్ల అచ్చయ్య పాల్గొన్నారు.ద

## బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల బిల్లును 9 వ షెడ్యూల్‌లో చేర్చాలి

**మునుగోడు,మేజర్ న్యూస్:**



బీసీలకు 42% శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును 9 వ షెడ్యూల్ లో చేర్చాలనీ ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బుడగపాక లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నల్గొండ జిల్లా బీసీ, ఎస్సీ,ఎస్టీ జేఏసీ అధ్యక్షుడు నెలికంటిరాఘవేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో హాలోబీసీ ఛలో ఇందిరా పార్క్ (హైదరాబాద్) నిరసన కార్యక్రమానికి మద్దతుగా మును గోడు మండలం నుంచి ధర్మ సమాజ్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేంతవరకు మా పూర్తి మద్దతు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పందుల పాండరీ, లక్ష్మయ్య ,వినయ్, సైదులు, అందుగుల రాజు, సాయికుమార్ పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ, మేజర్ న్యూస్:**



రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని నెమలి నెమలి కాల్వ పరిధిలో గల వెంకటేశ్వర శ్రీ సాయి జిన్నింగ్ మిల్లులో ప్రభుత్వ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో అత్యధికంగా వరి పత్తి పంటలు సాగు చేస్తున్నారని అన్నారు సాగునీటి వ్యవస్థకు పూర్తి సహకారం అందిస్తున్నామన్నారు సీసీఐకొనుగోలు కేంద్రంలో ప్రవేట్వ్యాపారులను ప్రోత్స హించవద్దని బయ్యరు మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని కోరారు రైతులు తమ పత్తిని సిసిఐ కేంద్రాలకు తెచ్చే ముందు తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉండేలా చూసుకోవాలన్నారు సిసిఐ కేంద్రాలలో పత్తి విక్రయించాలంటే తప్పనిసరిగా కిసాన్ ఆఫ్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు సిసిఐ కేంద్రాలలో రైతులకు సరిపడా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియో గం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వీరారెడ్డి చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్ సబిత తహసిల్దార్ దశరథ వ్యవసాయ అధికారిని అంజనీదేవి పత్తి మిల్లు పార్ట్నర్ సురేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య భీమానాయక్ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి శ్రీ మత్స్యగిరి గుట్ట చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి నాయకులు తుమ్మల యుగేందర్ రెడ్డి బద్దం సంజీవరెడ్డి బెలిదే నాగేశ్వర్ పలుసం సతీష్ గౌడ్ బత్తిని సహదేవ్ గౌడ్ మార్కెట్ సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ లో ఉచిత సీటు సాధించిన విద్యార్థులకు ఎంపీ చామల సన్మానం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



భువనగిరి పట్టణ కేంద్రంలోని పహాడినగర్ 30,31 వార్డ్ లకు చెందిన మహమ్మద్ జమీరుద్దీన్, మహమ్మద్ రఫీఉద్దీన్ లు నీట్ పరీక్షలో మంచి మార్కులు సాధించి ఎంబిబిఎస్ లో ఉచిత సీట్ పొందారు. వారిని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అభినందించి షాలువాతో సన్మానించి పుస్తకాలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి వారితో మాట్లాడుతూ ఇదే విధంగా కష్టపడి చదివి ఒక మంచి డాక్టర్ గా సమాజానికి సేవ చేయాలని ప్రస్తుత సమాజంలో డాక్టర్ల పాత్ర గొప్పదని కష్టపడితే అన్ని సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మహమ్మద్ అతహర్, డాక్టర్ మహమ్మద్ సైఫ్, నేహాల్ పాల్గొన్నారు.

## కేయం గ్రాండ్ హొటల్ ప్రారంభం

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**



యాదగిరిగుట్టలో శుక్రవారం కేఎం గ్రాండ్ ఏసి హొటల్, బాంకెట్ హాల్ రెస్టారెంట్ ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లి మెయిన్ రోడ్డు వద్ద కేఎం గ్రాండ్ ఏసి హొటళ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యాదగిరి గుట్ట దేవస్థానం వర్తక సంఘం అధ్యక్షులు గడ్డమీది మాధవులు గౌడ్, కేయం గ్రాండ్ హొటల్ఎండి ఆరే వెంకటేష్ గౌడ్లు ప్రభుత్వవిప్ ఐలయ్యను సన్మానిం చారు. అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి హొటల్ యజమాన్యానికి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్ట అరుణ్ గౌడ్, గడ్డమీద వేణు, దూదిపాల లక్ష్మారెడ్డి, పాండురాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**



యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి, మాసాయిపేట, సైదాపురం మల్లాపురం గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. రైతులకు రైతు భరోసా ఇవ్వడంతో పాటు రుణమాఫీని చేశామని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చారు. రైతులకు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి వి.ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**మోత్కూర్, మేజర్ న్యూస్:**



మండలంలోని సదర్శాపురం గ్రామంలో ఇటీవల అకాల మృతి చెందిన మాజీ ఉపసర్పంచ్, డీలర్ పర్రెపాటి వెంకటయ్య కుటుంబ సభ్యులను వి ఆర్ ఫౌండేషన్(వర్రె రాఘవులు) ఫౌండేషన్ కన్వీనర్ వర్రే హరిప్రసాద్ శుక్రవారం పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు వి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్ర మం లో ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు వర్రె శ్రీనివాస్, పర్రెపాటి బిక్షమ య్య , లగ్గాని యాదయ్య,సుంకరి సోమయ్య, గొట్టే వెంకన్న, దొండ యాదయ్య, తీగల అంజయ్య, పల్లెర్ల భాస్కర్,తీగల రామచంద్రయ్య, తీగల చంద్రయ్య ,చింత శ్రీను ,పర్రెపాటి ఆంధ్రయ్య, తీగల శ్రీను పర్రెపాటి యాదయ్య, జనార్ధన్ ,అశోక్, కురిమేటి యాదయ్య, పర్రెపాటి గోవర్ధన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

**నాగారం,మేజర్ న్యూస్:**



తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలోని ఆనంద గార్డెన్స్ లో శుక్రవారం నాగారం మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు దోమల బాలమల్ల రాధిక ల కుమార్తె శ్రావ్య-మధుకర్ గార్ల వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ,తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ ఆశీర్వదించారు.వారి వెంట టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపెల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య గౌడ్, రాంరెడ్డి,ఈదుల కిరణ్ కుమార్, చిల్లర చంద్రమౌళి,తరాల అంజయ్య,వడ్డే పరశురాం, నరసింహారెడ్డి,సంపేట అశోక్ కన్నెబోయిన కుమార్, బండి శ్రీనివాస్,కూరం వెంకన్న,దేవరకొండ మురళి, నరేష్, బాలమణి,కిష్టయ్య, అంజయ్య, మహేష్ మంచినీళ్ల మహేందర్, చిరంజీవి,వెంకన్న,ఎల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు.

## నాగన్న గౌడ్‌ను పరామర్శించిన ఐఎన్టియుసి నాయకులు

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**



హైదరాబాద్ నాగోల్ లో ఇటీవల గాయపడి కోలుకుంటున్న ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగని నాగన్న గౌడ్ని ఐఎన్‌టియుసి నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు ఐఎన్ టియుసి బ్లాక్ అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్ రెడ్డి, మండల ఐఎన్‌టియుసి అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి, పట్టణఐఎన్‌టియుసి అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్ పాల్గొన్నారు.

## శిక్షణ కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్ :**




భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ నిరుద్యోగ యువత కు వివిధ కోర్సుల కు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ వసతి కల్పించనున్నట్లు సంస్థ చైర్మన్ ఎన్ కిషోర్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. కోర్సు వివరాలు బేసిక్ కంప్యూటర్స్ (డాటా ఎంట్రీ ఆపరేటర్) కోర్సుకు గాను 2 నెలల కాలపరిమితి, విద్యార్హత ఇంటర్మీడియట్ పాస్ అయి ఉండా లని అర్హత గల 18 నుండి 30 వయసు గల గ్రామీణ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అర్హత గల ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సెట్, 2 పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో నవంబర్ 1న సంస్థలో జరిగే అడ్మిషన్ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని వారు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 9133908000, 9133908111, 9133908222, 9948466111లను సంప్రదించాలని తెలిపారు.

## సూర్య ఎఫెక్ట్

# స్పందించిన ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

### కష్టాలలో ఉన్న వైద్య విద్యార్థిని అక్కున చేర్చుకున్న భాస్కర్

### 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**మర్రిగూడ, మేజర్ న్యూస్:**



" పేదింటిలో మెరిసిన ఆణిముత్యం" "పారిశుద్ధ్య కార్మికురాలి కొడుకుకు ఎంబిబిఎస్ సీటు" "కష్టాలలో వైద్య విద్యార్థి" అనే వరుస కథనాలు సూర్య దినపత్రికలో ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. స్పందించిన ఈ ఎల్ వి ఫౌండేషన్ వైద్య విద్యార్థి ఈద గిరికి ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. ఫౌండేషన్ చైర్ పర్సన్ భాస్కర్ సూచన మేరకు ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ శుక్రవారంమర్రిగూడలో ఆ విద్యార్థి ఇంటికివెళ్లి మాటాడారు. ఆవిద్యార్థి తండ్రి అనారోగ్యంతో మృతిచెందడంతల్లి మర్రిగూడ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తేనే ఇల్లు గడుస్తుంది. చలించి పోయిన ఈ యల్ వి ఫౌండేషన్ తక్షణమే ఆ విద్యార్థి గిరికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి నేనున్నానంటూ భరోసాను కల్పించింది. ఫౌండేషన్ నుండి ఎంబిబిఎస్ కు సహకరిస్తానని ఆ కుటుంబానికి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ హామీ ఇచ్చారు. అనంతరం ఆ విద్యార్థి మాట్లాడుతూ తన చదువుకు సహకరించిన ఫౌండేషన్ పేరు నిలబెడతానని ఆ విద్యార్థి తెలిపారు. విద్యార్థి తల్లి నరసమ్మ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ యూత్ సభ్యులుపాల్గొన్నారు.

## కోదాడలో భారీ వర్షం

## పలు వీధులు జలమయం

**కోదాడ,మేజర్ న్యూస్:**



తుఫాన్ కారణంగా కోదాడ పట్టణంలో గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి.. శుక్రవారం కురిసిన వర్షానికి పలు వీధులు వర్షపు నీటితో జలమయమయ్యాయి. హుజూర్నగర్ రోడ్డు సూర్య ల్యాబ్ పక్కన గల వీధిలో వరద నీరు భారీగా చేరడంతో ఆ వీధుల గుండా వెళ్లే స్థానికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రెండు గంటలకు పైగా వర్షం ఎడతెరిపి లేకుండా కురవడంతో మురుగనీటి కాలవలు పొంగి ప్రవహించి వర్షపు నీరు వీధులలో చేరింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ,ఎంపీ

**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:**



భూదాన్ పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ కుమారుడు పాక విజయ్ ,సాయి దీక్షితల వివాహ వేడుక శుక్రవారం పి ఎస్ ఆర్ శ్లోక కన్వెన్షన్ హాల్ హైదరాబాదులో జరగగా వివాహ వేడుకకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అధికవర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**మోత్కూర్, మేజర్ న్యూస్:**



గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నష్టపోయిన వరి, పత్తి రైతులను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవడంతో పాటు, వరి,పత్తి కొనుగోళ్లలో ఉన్న నిబంధనలు సడలించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో కోత కొచ్చిన వరి నెలకొరిగిందని, మార్కెట్లలో ఉన్న వరి దాన్యం తడిసి రైతులకు తీవ్ర నష్టం జరిగడమే కాక, వర్షాల వల్ల వరి దాన్యం ఆరబెట్టుకొని కొనుగోలుకేంద్రాలకు తరలించడం కష్టంగా మారడంతో ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి అనేక రకాలుగా రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొరగా చేతికి వస్తున్న పత్తి భారీ వర్షాలతో రంగు మారే ప్రమాదం ఉందని, ఇప్పటికే తీసిన కొంత పత్తికి గిట్టుబాటు ధరలభించకపోవడం, సిసిఐ కేంద్రాలలో అమ్ముకోవడానికి నిబంధనలు అడ్డు వస్తుండటంతో ఇండ్లలోనిల్వచేసే అవకాశం, ఆర్థిక స్థోమతలేని రైతులు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకొని నష్టపోతున్నారని అన్నారు. గతంలో కొనుగోలు చేసిన దాన్యానికి కూడ ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రైతుల ఖాతాల్లో జమ కాలేదని వెంటనే బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. అతివృష్టి కారణంగా రైతులు పడించిన వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్ట పోయారని,వ్యవసాయశాఖ అధికారులతో పంట సర్వే చేయించి, నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించడంతో పాటు, కొనుగోళ్లలో ఉన్ననిబంధనలు సడలించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు.

# వైభవంగా ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ

**యాదగిరి గుట్ట, మేజర్ న్యూస్:**



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం స్వామి అమ్మవార్లకు నిత్య కైంకర్యాలు, అమ్మవారికి ఊ%శీ%జల్ సేవ పర్వాలను అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు.సాయంత్రం ఆలయంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ఊంజల్ సేవ నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు.వివిధ రకాల పూలతో, తులసి దళాలతో,పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ఊంజల్ సేవలో, కొలువై ఉన్న ఆండాళ్ అమ్మవారికి హారతినిస్తూ కీర్తన చేశారు. వేద మంత్రోచ్చారణల మధ్య మంగళవాయిద్యాల సన్నాయి మేళనడుమ అమ్మవారికి ఊంజల్ సేవ మహోత్సవం కోలాహలంగా నిర్వహించారు.మొదటగా శ్రీ మన్యు సూక్త పారాయణం జరిపారు. ప్రత్యేకంగా బంగారంతో తయారుచేసిన 108 పుష్పాలను శ్రీవారి సన్నిధిలో ఉంచి వాటితో అర్చన జరిపారు. తిరువీధి సేవ అనంతరం అమ్మవారిని ఆలయంలోని అద్దాల మండపంలోని ఉయ్యాలలో శయనింపు చేయించారు. గంట పాటు వివిధ రకాల పాటలతో అమ్మవారిని కొనియాడుతూ, లాలి పాటల కోలాహలం కొనసాగింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీ స్వామి అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.శుక్రవారం వివిధ కైంకర్యాలలో ఆదాయం. రూ.13,76,469/- వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## జూబ్లీహిల్స్ డివిజన్ ఇన్చార్జిగా పిట్టల బాలరాజ్ నియామకం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సేవాదళ్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు ని జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో జూబ్లీహిల్స్ డివిజన్ ఇన్చార్జిగా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెలజితేందర్ ఎన్నికల ఇన్చార్జిగా నియమించడం జరిగింది. ఈ నియమాకానికి ఏఐసీసీ ఇన్చార్జి సెక్రటరీ విశ్వనాథన్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్ వారి ఆదేశానుసారం ఎన్నికల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం సేవాదళ్ కార్యకర్తలను సమన్వాయం చేసుకొని జూబ్లీహిల్స్ డివిజన్లో ఇంటింటా తిరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక ఓట్లు తీసుకొని వచ్చి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీ గెలవడం ఖాయమని పిట్టల బాలరాజు అన్నారు నియమాకానికి సహకరించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కి ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డుపైకి వరద నీరు..

## విద్యార్థుల ఇక్కట్లు

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:**



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డు అనంతారం గ్రామం వద్ద రోడ్డుపై వరద నీటితో కష్టసాధ్యంగా మారాయి. ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) సమీపంలో చెలకల్లో నుండి వరద నీరు జాతీయ రహదారి మీదకు పారుతూ ప్రమాదకర స్థితి నెలకొంది.ప్రజా సౌకర్యార్థం జాతీయ రహదారి వెంట డ్రైనేజీ కాలువ నిర్మించినా, ఆ వరద నీటిని సరైన మోరి కాలువలోకి మళ్లించకపోవడంతో వర్షం కురిసిన ప్రతీసారి చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే నీరు రోడ్డుపైకి దూసుకొచ్చి,రాకపోకలు ఇబ్బందికరంగా మారుతున్నాయి. ప్రతి రోజూ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు తడిసిన రహదారిపై జారి పడే ప్రమాదంలో ఉన్నారు. పాదచారులు కూడా రోడ్డుపై నడవడం కష్టమైపోయింది. తల్లిదండ్రులు, స్థానికులు దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మున్సిపల్ అధికారులు, జాతీయ రహదారి శాఖ బాధ్యులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు."మోరి కాలువను కలపకపోవడం వల్లే నీరు రోడ్డుపైకి వస్తోంది. పాఠశాల పిల్లలు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉంది," అని స్థానికులు హెచ్చరించారు.వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో వరదనీటి సమస్యను పట్టించుకోకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆవేదనను గమనించి సంబంధిత శాఖలు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మంత్రిగారూ.. నేరేడుచర్లపై నజర్ పెట్టండి..

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః**

ఉమ్మడి నేరేడుచర్ల గా ఆర్థిక సామాజిక రాజకీయ వ్యాపార రంగాలలో దూసుకు పోతున్న నేరేడుచర్ల ఒకప్పుడు గ్రామపంచాయతీ గా ఉండి మేజర్ గ్రామపంచాయతీగా మారి ప్రస్తుతం మునిసిపాలిటీగా సేవలందిస్తూ వస్తుంది కానీ వ్యాపార రంగంలో మాత్రం రోజురోజుకు వెనుకడుగు వేస్తుంది. కూత వేటు దూరంలో విస్తరించిన రహదారుల తో పది నుంచి 15 నిమిషాల వ్యవధిలో పెద్ద మిర్యాలగూడ పట్టణం ఉండడం ఆరోగ్య, ఆహ్లాద, కార్పొరేట్ వ్యాపార కేంద్రంగా రాష్ట్రంలోని పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు ఏర్పాటు కావడంతో అందున రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ఉచిత బస్సు ప్రయాణం చిన్నచిన్న కొనుగోళ్లకు సైతం మిర్యాలగూడ కు వెళుతున్న పరిస్థితి, ఇదొక్కటే కాదు ఉమ్మడి నేరేడుచర్లను రెండు మండలాలుగా విభజించడంతో ఏర్పడ్డ పాలకీడు మండలం లో కూడా వ్యాపారం విస్తరించడంతో అధికార కార్యాలయాలకు వచ్చి వెళ్లేవారు అక్కడే ఆగిపోవడం పక్కనే ఉన్న గరిడేపల్లి మండలం పూర్తిస్థాయిలో విస్తరణ జరిగి వ్యాపార కేంద్రంగా మండలము లోని గ్రామల ప్రజలకు కేంద్రంగా మారడంతో ఒకప్పుడు కలకలలాడిన నేరేడుచర్ల వ్యాపార రంగం వెలవెలబోతోంది. గ్రామపంచాయతీ నుంచి మునిసిపాలిటీగా మారిన నేరేడుచర్ల రాబోవు రోజుల్లో డి లిమిటేషన్ లో భాగంగా నియోజకవర్గంగా మారబోతోందన్న ఊహాగానాల నేపథ్యంలో రాజకీయంగా పాలకీడు గరిడేపల్లి తో కూడిన నేరేడుచర్ల ప్రస్తుతం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల పై ఎందుకో వివక్షకు గురవుతుంది. ఒకప్పుడు వందల సంఖ్యలో కలకలలాడిన ప్రభుత్వ జూనియర్ కళాశాల వెలవెలబోతోంది. మూడు మండలాల విద్యార్థులకు ఉపయోగపడే ఆ కళాశాల రెసిడెన్షియల్ కళాశాల గా మార్చాలని అభ్యర్థిస్తున్న పట్టించుకునే పరిస్థితి కరువైంది. ఇక డిగ్రీ కళాశాలకు ఉపయోగపడేంత అనువైన స్థలం ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరిలో చెరువుకు పోవడం శోచనీయం. కేవలం హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో మాత్రమే డిగ్రీ కళాశాలకు చొరవచూపి నేరేడుచర్ల పట్టణాన్ని విస్మరించడం ఏంటని ప్రశ్నిస్తున్న పరిస్థితి. వైద్యరంగంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్న ప్రజలకు పూర్తిస్థాయి సేవలందించడంలో వెనుకబాటుతనం స్పష్టంగా కనిపిస్తోంది. నేరేడుచర్ల పట్టణంలోని ప్రాథమిక




ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిక మార్చి అధునాతన వైద్య సేవలు అందించాలని గత కొంతకాలంగా ప్రజలు వివిధ పార్టీ నాయకులు కోరుతున్న కేవలం హుజూర్నగర్ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చి ప్రతి అవసరానికి అక్కడికే వెళ్లాలి అన్నట్లుగా సూచించడం నేరేడుచర్లపై వివక్షత చూపినట్లుగా భావిస్తున్నారు. ప్రజలు.వ్యవసాయ కళాశాల, పాలిటెక్నిక్ కాలేజ్, ఐఐటి కాలేజ్ , స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఇలా విద్యార్థులకు, యువతకు ఉపయోగపడే ప్రభుత్వ కళాశాలలు మా ప్రాంతంలో ఏర్పాటుకు చొరవ చూపకపోవడం ఎంతవరకు సబమని నేరేడుచర్ల పాలకీడు గరిడేపల్లి మండలాల విద్యార్థులు యువత ప్రజలు ప్రశ్నిస్తున్న పరిస్థితి. అన్ని అభివృద్ధి కార్యక్రమాలు హుజూర్నగర్ మఠంపల్లి మేళ్లచెరువు చింతలపాలెం ప్రాంతాలకే అధిక ప్రాధాన్యమిస్తున్నట్లుగా ఉంటుందని మాపై కూడా చొరవ చూపి మా ప్రాంత అభివృద్ధిలో కేవలం రోడ్ల అభివృద్ధిపైనే కాకుండా విద్య వైద్య ఆరోగ్య తదితర ప్రభుత్వ రంగాలలో అభివృద్ధి చెందటానికి వీలున్న అన్ని కార్యక్రమాలు సమపాళ్లలో అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. సమృద్ధిగా ప్రభుత్వ భూమి మన ప్రాం తంలో లభ్యమైనప్పటికీ వాటిని ఉపయోగించి ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలు మా ప్రాంతం పై దృష్టిపెట్టి అభివృద్ధి చేపట్టాలని అభివృద్ధి ప్రదాత మంత్రిని వేడుకుంటున్నారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరం

**వలిగొండ, మేజర్ న్యూస్ః**



కల్యాణలక్ష్మి ,షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు వరంలాంటిదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పేద ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వలిగొండ మండలానికి చెందిన 59 చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద వారికి కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ ఎంతో అసరగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ వీరారెడ్డి ఆర్డిఓ శేఖర్ రెడ్డి ఎమ్మార్వో దశరథ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమానాయక్ వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య నాయకులు బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న గౌడ్ పాలకుర్ల వెంకటేశం తుమ్మల యుగేందర్ రెడ్డి బద్దం సంజీవరెడ్డి పలుసం సతీష్ గౌడ్, బెలిదే నాగేశ్వర్ బత్తిని సహదేవ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### ఆదర్శంగా నిలుస్తున్న చామలేడు గ్రామ యువకులు

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**



గుర్రంపోడ్ మండలం చామలేడు గ్రామంలో యువకులు గత ఆరు సంవత్సరాలుగా ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నారు. ఇటీవల 25 రోజుల క్రితం ఆ గ్రామ యువకుడు ఆవుల నరేష్ మరణించడం జరిగింది. అతనికి పెళ్లయి ఇద్దరు చిన్న పిల్లలు కూడా ఉన్నారు. అతను చనిపోవడంతో చామలేడు గ్రామ యువకులు, స్నేహితులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని, శుక్రవారం రోజున 37000 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ గ్రామ యువకులు ఆపద అంటే చాలామంది ముందుకు వస్తున్నారు. వీళ్ల చేసిన సహాయాలు చాలా ఉన్నాయి .గుర్రంపోడు మండలానికి చెందిన శేఖర్ అనే యువకుడు గత ఆరు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదం లో చనిపోవడంతో అతని భార్య కి 45000 వేల రూపాయలు, కరోనా టైంలో శివ చామలేడు గ్రామ యువకుడు కరోనాతో చనిపోవడంతో, అతని తల్లికి 90000 వేల రూపాయలు, పిట్టగూడం గ్రామానికి చెందిన కట్ట ఇస్తారు అనారోగ్యంతో చనిపోవడంతో అతను భార్య సైదమ్మకి క్లాస్మేట్స్ 40000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన వారిలో చామలేడు గ్రామానికి చెందినవారు కూడా ఉన్నారు, దాము యాదయ్య అనారోగ్యంతో చనిపోవడంతో అతను భార్యకి 35000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ గ్రామ యువకులే కాకుండా పక్కనున్న గ్రామాలలో మిత్రుల ద్వారా సేకరించి ఆపదలోన ఉన్న వారిని ఆదుకుంటున్నారు.వీటితోపాటు గ్రామంలో బొడ్రాయి, ఉమామహేశ్వర , కనకదుర్గమ్మ , ముత్యాలమ్మ దేవాలయములను కట్టడానికి యువకుల పాత్ర చాలా ఉన్నదని ఆ గ్రామ ప్రజలు చెబుతున్నారు. వీరు చేస్తున్న సేవలను గ్రామ , మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఆ గ్రామ యువకులు మాట్లాడుతూ ఆపద అనేది ఏదో ఒక రూపంలో వస్తుంటుంది, ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని, యువకులు ముందుకు రావాలని కోరుకుంటున్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం

**తుర్కపల్లి , మేజర్ న్యూస్**



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 22 నెలలు అయినా వరంగల్ రైతు సభ తీర్మానంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అధ్యక్షతన తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ జహంగీర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా కింద కాంగ్రెస్ ప్రభుత్వం 12,000 మాత్రమే రైతు భరోసా వేస్తున్నారని ఇచ్చిన హామీ 15000 వెంటనే అమలు చేయాలని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ రాష్ట్ర మొత్తంలో 60 శాతం మాత్రమే పూర్తి చేశారని మిగిలిన నలభై శాతం కూడా వెంటనే భర్తీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పసల్ యోజన పథకాన్ని రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని వరంగల్ సభలో ఇచ్చిన హామీ ఇంకా నెరవేరలేదన్నారు. రైతులకు పోయిన యాసంగికి రావలసిన 500 రూపాయల బోనస్ ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో మొన్న కురిసిన ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందివాలన్నారు. రైతులు వానాకాల పంట కోతలు మొదలైనవి కావున అమ్ముకోవడానికి ధాన్యం కొనుగోలు సెంటర్లను అన్ని చోట్ల వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు శత్రు నాయక్, చిన్న చలమయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా , జక్కుల వెంకటేశం గోర్ల రామచంద్రం, పాముల రామచంద్రం, మేకల పాండు, ఆకుల శీను,, గుండబోయిన మల్లేశం, ఆకుల భాస్కర్, కానుగంటి భాను, బొడ్డెల్లి శీను పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



పేదింటి ఆడపడుచులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 47 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది అని అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, ఎమ్మారై వెంకట్ రెడ్డి, నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి ,భారత లవ కుమార్, సామ మోహన్ రెడ్డి,కొట్టం కరుణాకర్ రెడ్డి, గునిగంటి రమేష్ గౌడ్, మన్నె వెంకట్ రెడ్డి, తోట శ్రీనివాస్ భూషణం , దొటి కుమార్ , బొడిగె శంకరయ్య,గోరుగంటి రవీందర్, దానయ్య,రావుల జంగయ్య,కుక్క కుమార్ , గ్యార సందీప్, కీర్తి సంజీవ,రావుల అనిల్ , జింకల కుమార్, అరుణ్ ,మహేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు సర్వం సిద్ధం

## ఈనెల 25 26న జాబ్ మేళా
## 36 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులు రిజిస్ట్రేషన్
## నేడు హుజూర్‌నగర్ బాటపట్టనున్న నిరుద్యోగ యువత
## మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:**
తెలంగాణ రాష్ట్రంలోని భారీ ఎత్తున ఈనెల 25 26న హుజూర్ నగర్ లో నిర్వహించే జాబు మేళకు సర్వం సిద్ధం చేశారు శుక్రవారం సాయంత్రం నీటి పారుదల మరియు పారతరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జాబ్ మేళా ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 36 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు మరో నాలుగు ఐదు వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకొనే అవకాశం ఉందన్నారు చదువుకు సంబంధించిన తరహాలో ఆయే కంపెనీలలో రిక్రూట్మెంట్ చేసుకొని అవసరమైతే ట్రైనింగ్, స్టాప్ అండ్ ఇచ్చే అవకాశం కూడా వెసులుబాటు ఆయ సంస్థలు కల్పిస్తున్నట్లు తెలిపారు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పరిశ్రమలు ఎక్కువగా ఉన్నందున మన ప్రాంత గ్రామీణ నిరుద్యోగ యువత యువకులు రిజిస్ట్రేషన్ చేసుకునే విషయంలో మరింత ఉత్సాహంగా ఉన్నట్లు మంత్రి తెలిపారు రాష్ట్రస్థాయి పరిశ్రమల శాఖ అధికారులతో కూడా మాట్లాడి ఇంటర్వ్యూలకుపరిశ్రమల శాఖవారినికూడా ఆహ్వానించినట్లు తెలిపారు ప్రధానంగా హైదరాబాదులో ఉన్న యువతకు ఉద్యోగాల మీద కొంత అవగాహన ఉంటుందని గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఈ జాబ్ మేళా సువర్ణ అవకాశం కలిగిస్తుంది అన్నారు రెండు రోజులపాటు నిర్వహించే జాబు మేలకు దూరప్రాంతాల నుంచి వచ్చే నిరుద్యోగ యువతీ యువకులకు అన్ని ఏర్పాట్లు వసతి సౌకర్యం కూడా కల్పించామన్నారు ప్రధానంగా యువత క్రమశిక్షణతో ఇంటర్వ్యూలకు హాజరై ఆ కంపెనీలు నిర్వాకుల సూచనల మేరకు ఫాలోఅప్ కావాలని తెలిపారు సుమారు 275 కంపెనీలు ఇంటర్వ్యూలకు హాజరవుతున్నారు అన్నారు ఇంటర్వ్యూలకు వచ్చే నిరుద్యోగ యువత క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు ఇంటర్వ్యూ అనంతరం బయోడేటాలు పరిశీలన చేసి హైదరాబాదు కార్యాలయం ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలియపరుస్తామన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 నుంచి 75 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించినట్లు ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని క్రమశిక్షణకు మారుపేరుగా కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ జిల్లా ఎస్పీ నరసింహ పోలీస్ మరియు రెవెన్యూ వివిధ శాఖల అధికారులు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి
## పాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చైర్మన్



**మునుగోడు,మేజర్ న్యూస్:**
రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలనీ ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిపిసి సెంటర్ లు మండలంలోని కచలాపురం, ఉకొండి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్ముకొవాలని, దళారులకు అమ్ముకొని మోసపోవద్దు అని అన్నారు. అకాల వర్షానికి ధాన్యము తడవ కుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే దాన్యం తేమ శాతం 17% ఉండే విధంగా తాలు,మట్టి,పెళ్లా లేకుండా శుభ్రంగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వమిచ్చే మద్దతు ధర గ్రేడ్ “ ఏ “ రూ. 2389 రూపాయలు సాధారణ రూ. 2369 రూపాయలు,సన్న వరి ధాన్యానికి 500 రూపాలు బోనస్ అందిస్తుం దని తెలిపారు. రైతులు నిబంధనలను పాటించి ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ చేర్మెన్ దోటి నారాయణ, మార్కెట్ డైరెక్ట్ లు కుంభం చెన్నారెడ్డి, హైమదు, మండల వ్యవసాయ అధికారి పద్మజ, పీఏసీఎస్ డైరెక్టర్లు ఉప్పునుతుల రమేష్, మార్తా మోహన్ రెడ్డి, మేకల మల్లయ్య, సింగం వెంకన్న, జిట్టగోని యాదయ్య, ఏఈఓ నికిల్, పిఎసిఎస్ కార్యదర్శి పాలకూరి సుఖేందర్, సిబ్బంది నన్నూరి అశోక్ రెడ్డి, దుబ్బ పురుషోత్తం, స్వామీనాథ్ ,తాటికొండ లింగస్వామి, చంద్రశేఖర్, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు బోయపల్లి నాగరాజు,కందుల అశోక్,మాజీ ప్రజా ప్రతినిధులు భీమనపల్లి సైదులు, జాల వెంకటేశ్వర్లు, గురీజ రామచంద్రం, కొండకింది రామ్ రెడ్డి, మేడి యాదయ్య, నడిపల్లి యాదగిరి, మాదగోని దేవలోకం, బీమగోని స్వామి, బీమగోని ముత్యాలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:**



గుర్రంపోడ్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ దాన్యాన్ని విక్రాయించి మద్దతు ధర పొందాలని అన్నారు. కేంద్ర నిర్వాహకులు అన్ని రకాల మౌళిక వసతులు రైతులకు కల్పించాలని ఆయన అన్నారు. పిఏసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి మాట్లాడుతూ జిన్నాయిచింత,పోచంపల్లి గ్రామాల్లో త్వరలో మరో రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఓ పాంత్య నాయక్, ఆర్డివోరమణారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు,ఏఓ మాధవరెడ్డి,ఎంపిడివో మేకల విజయ్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్,మాజీ ఎంపిపి చనమళ్ళ జగదీష్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్ రెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమతం జగదీశ్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న,యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ కొత్త నాగరాజు, పిఏసిఎస్ సిబ్బంది,పాల్గొన్నారు.

# మదర్ డైరీ డైరెక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డికి సన్మానం

**మోత్కూర్, మేజర్ న్యూస్:**



మండలంలోని పాటిమట్ల గ్రామంలో నల్లగొండ,రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార యూనియన్ లిమిటెడ్ ఎన్నికలలో డైరెక్టర్ గా గెలుపొందిన రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి ని శుక్రవారం పాల సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలకవర్గ సభ్యులు, డైరెక్టర్లు బండ విజయ్ రెడ్డి,నర్సిరెడ్డి, రఘుపతి రెడ్డి, మోతె రాధాకిషన్ రెడ్డి, బండ వెంకట్ రెడ్డి ,చింత సోమక్క, గంగమ్మ, మోతె విజయ్ రెడ్డి, పాడి రైతులు ఆకుల మహేష్, కురుమేటి యాదమ్మ, కె కొండల్ రెడ్డి, దొండ మల్లేష్, రాములు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా బస్సు ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికరం

## మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు,మేజర్ న్యూస్:**



హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ప్రైవేటుట్రావెల్ బస్సు కర్నూలు శివారు లోని చిన్నటేకూరు వద్ద అగ్ని ప్రమాదానికి గురై ప్రయాణికులు సజీవదహనమైన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఈ ఘటన జరగటం దురదృష్టకరమన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, ఘటనలో గాయపడిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాననీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో షేక్‌పేట్ ఇన్చార్జిగా బెండ శ్రీకాంత్

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలోభాగంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ



ఓబిసి డిపార్ట్మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెండ శ్రీకాంత్ ని షేక్ పెట్ డివిజన్ ఇన్చార్జ్గా నియమించినందుకు రాష్ట్ర ఓబిసిచైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కి ధన్య వాదములు తెలియజేస్తూ నాపై నమ్మకంతో ఇట్టి నియామకానికి సహకరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికిప్రత్యేక ధన్యవాదాలు అంతేకాకుండా జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామని అదేవిధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రజా పాలనలో భాగంగా అభివృద్ధి కార్యక్రమా లను వివరిస్తూ ప్రచారం నిర్వహించి అత్యంత మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తామని అన్నారు.